19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 28 మార్చి 2025



### అంజన్నను దర్శించుకున్న

## బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 27:** తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి గురువారం కొండగట్టు ఆంజనేయస్వామి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఈఓ ప్రసాదం అందజేశారు. అనంతరం చైర్మన్, సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, బీసీ సంక్షేమ



అధికారి సునీత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులకు ఇబ్బందులు లేకుండా

## షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించాలి

- కమిటిలో ఎమ్మెల్యేగా తనకు స్థానంగా కల్పించాలి
- అసెంబ్లీలో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 27 :** రైతులకు ఇబ్బందులు లేకుండా షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించాలని, కమిటిలో ఎమ్మెల్యేగా తనకు స్థానంగా కల్పించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం శాసనసభ సమావేశాల్లో భాగంగా జీరో అవర్లో కోరుట్ల నియోజకవర్గ సమస్యలను సభలో లేవనెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని షుగర్ ఫ్యాక్టరీని 2014-15లో మాజీ సీఎం కేసీఆర్ ఒక సహకార సంఘం ఏర్పాటు చేసి ఫ్యాక్టరీపై అధికారం పై రైతులకు కల్పించాలని ఆలోచన చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కమిటి వేసిందని, కమిటిలో స్థానిక ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించలేదని, భవిష్యత్తులో రైతులకు ఇబ్బందులు లేకుండా షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించాలని, అక్కడి చెరుకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకరావడానికి స్థానిక ఎమ్మెల్యే కమిటిలో స్థానం కల్పించాలన్నారు.

### చులకనభావంతో పిలిచే కులాల పేర్లను

## గౌరవప్రదంగా పిలిచేలా మారుస్తాం

- అభ్యంతరాలు, సూచనల మేరకు కులాల పేర్ల మార్పు
- బీసీ కులాల్లోని అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించేందుకు కృషి
- పేదలు రిజర్వేషన్ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి
- పిల్లలను అన్ని రంగాల్లో అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి
- బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 27 :** సమాజంలో నేటికీ చులకన భావంతో పిలిచే కులాల పేర్లను గౌరవప్రదంగా పిలిచేలా వాటిని మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ స్పష్టం చేశారు. చులకన భావంతో కులాలను పిలవడం వల్ల ఆ కులస్తులు, పిల్లలు తీవ్ర ఇబ్బంది లు ఎదుర్కొంటున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. వారి ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీసీ కమిషన్ రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లాలో కమిషన్ పర్యటించింది. బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు జగిత్యాల జిల్లా పర్యటనకు విచ్చేసి, ముందుగా కొండగట్టు దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో చైర్మన్, సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు నేరుగా తారక రామనగర్ లో వీర ముష్టి కమ్యూనిటీ భవనం, గాంధీనగర్ లో గల దొమ్మర సంఘ భవనంలో బీసీ కుల సంఘాల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారి సమస్యలను 2లో

## ముస్లింల పవిత్ర మాసం రంజాన్

- పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ వేణు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సుల్తానాబాద్ మార్చి 27 :** ముస్లింల పవిత్ర మాసం రంజాన్ అని పెద్దపల్లి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణు అన్నారు. ఇఫ్తార్ విందులు ద్వారా స్నేహ పూర్వక వాతావరణం పెంపొంది స్థాయని లోక కళ్యాణ అర్థమే ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులు చేపడతారని పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపం లో ప్రభుత్వం తరపున పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షలో ఉన్న వారితో పలు రకాల పండ్లు డ్రై ఫ్రూట్స్ వారికి అందించి తేనీటి విందులో స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందించడంతో పాటు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పవిత్ర రంజాన్ పండుగ మాసంలో ముస్లిం మైనార్టీ లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం బహు పుణ్య కార్యక్రమం అన్నారు. అన్ని కులాలు మతాలు సమానమే నన్న భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు దోహదపడతాయని, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు ఉపవాసం ఉండి తమ యొక్క దైవాన్ని భక్తిశ్రద్ధల తో మసీదులలో ప్రార్థనలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని 2లో

### మైత్రి గ్రూప్ చైర్మన్

## కొత్త జైపాల్ రెడ్డి ఔదార్యం

- గోదాం గడ్డలో రంజాన్ సందర్భంగా పేదలకు రేషన్ కిట్లు పంపిణీ




**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 27 :** మైత్రి గ్రూప్ ఆఫ్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి ఉదారత చాటారు. పేద ముస్లింల పట్ల ప్రేమ అను రాగానికి, ఆప్యాయతకు మారుపేరుగా నిలిచారు. పేదల పట్ల తనకున్న స్వాభావిక మంచితనాన్ని చాటి చెబుతూ నేనున్నానని వెన్ను తట్టి ప్రోత్సహించేలా భరోసా కల్పించారు. కరీంనగర్ వేదికగా హిందూ కుటుంబంలో పుట్టిన ముస్లింల పట్ల అభిమానాన్ని పంచిపెట్టి మతసామ రస్యానికి ప్రతీకగా నిలిచారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లీం కుటుంబాలకు మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి రేషన్ కిట్‌లు పంపిణీ చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గోదాంగడ్డలో గల మసీద్ వద్ద చేపట్టిన ఈ పంపిణీ కార్యక్రమం లో సుమారుగా 200మంది ముస్లీం సోదరులకు 2లో

## ఢిల్లీలో డీసీసీ అధ్యక్షుల సమావేశంలో ప్రభుత్వ విప్ అడ్లూరి




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 27 :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన దేశ రాజదాని ఢిల్లీ లో గురువారం జరిగిన డీసీసీ అధ్యక్షుల సమావేశంలో జగి త్యాల డీసీసీ అధ్యక్షులు, ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ పాల్గొని మాట్లాడారు.దేశవ్యాప్త డీసీసీ అధ్యక్షుల సమావేశంలో అడ్లూరి కి మాట్లాడే అవకాశం లభించింది. ఈయనతో పాటు మంచిర్యాల డీసీసీ అధ్యక్షులు సురేఖ కు కూడా మాట్లాడే అవకాశం కల్పించించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి మాజీ అధ్యక్షులు,ఎంపి రాహుల్ గాంధీ, ఏఐసిసి ముఖ్య నాయ కులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచులు ముందస్తు అరెస్టు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 27 :** గొల్లపల్లి మండలంలోని కొంతమంది సర్పంచలను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మాజీ సర్పంచ్లకు రావలసిన బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని మాజీ సర్పంచులు వాపోయారు. అసెంబ్లీ ముట్టడి చేస్తారని అనుమానంతో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో నేరెళ్ల గంగారెడ్డి, అలిశెట్టి రవీందర్, నల్ల శ్యామ్, బలబత్తుల కిషన్‌లు ఉన్నారు.

## ముస్లింల పవిత్ర మాసం రంజాన్

**మొదటి పేజీ తరువాయి...**అల్లాను వేడుకుంటారని స్పష్టం చేశారు. సర్వమత సారాంశం ఒక్కటేనన్న భావాన్ని ప్రజల్లో కల్పించాలని కోరారు. ముస్లిం మైనార్టీలకు తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని సూచించారు. .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,, చిలుక సతీష్,బిందు కృష్ణ, సీనియర్ నాయకులు సాయిరి మహేందర్,, శ్రీనివాసరావు, నేతృ శ్యామ్, పన్నాల రామన్న, అమ్మిశెట్టి రాజలింగం, తిరుపతి, పీకే ప్రభాకర్, రాజుల అరుణ్, రవీందర్, ముస్లిం మైనార్టీ నాయకులు అక్బర్ అలీ మిర్జా యూసిపాలి బేగ్, ఎండి ఫైన్, మోబిన్, కలీం, హైదర్, తోఫిక్, ఫారూఖ్, తాహెర్, ఈ ఎండి రఫిక్, యువనేతలు సలీం, హకీం, గోరే జానీ, మీరాజ్, ఇక్బాల్, ఫహేద్ ల, తోపాటు తాసిల్దార్ రామచంద్రావు, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్, యువ నాయకులతో పాటు ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

## ఘనంగా షబ్-ఎ-ఖాదర్ వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 27 :** పెద్దపల్లి జిల్లాలో షబ్-ఎ-ఖాదర్ వేడుకలు గురువారం రాత్రి ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు.గోదావరిఖని రామగుండం పెద్దపల్లి సుల్తానాబాద్ మంథని సెంటినరీ కాలనీ కమాన్ పూర్ తదితర ప్రాంతాల్లో షబ్ ఏ ఖాదర్ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మసీదుల్లో ముస్లిం సోదరులంతా రాత్రంతా జాగారం నిర్వహించారు. ఈ రాత్రిని పవిత్ర రాత్రి అని ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ దిగివచ్చిన రాత్రి. అలాగే ఆ మసీదుల్లో రాత్రంతా నమాజ్ చేసి జాగారాలు నిర్వహించారు. పలువురు యువకులు ఖురాన్ పటించారు.ఆయా మసీదుల్లోని మత గురువులు ఈ రాత్రి విశిష్టత గురించి వివరించారు. అలాగే కఠోర ప్రార్ధనలు చేశారు. కురాన్ వచనాలు మొదట ప్రవక్త అవతరించిన రోజును వివరించారు. ఈ రాత్రి 1000 నెలల కంటే ఎక్కువ పవిత్రతను కలిగి ఉండటం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, షౌకత్ ఖాన్, ఇంతియాజ్, మథీ న్ ఖాన్, ఇజాజ్ ఖాన్, షేర్ ఖాన్, జలీల్, అజ్జు, యూసఫ్, అహ్మద్ ఖాన్, ఇమామ్ సెట్, షేక్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ పార్వతి కోటేశ్వరుల కళ్యాణం

# ప్రభుత్వ లాంఛనాలతో జరిపించాలి

**-కోటేశునికి,రాజేశుని పట్టువస్త్రాలు అందించాలి**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల పవిత్ర గోదావరి తీరంలోనున్న ప్రాచీన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ఆలయంనిత్యం భక్తుల సందడితో కోరినకోర్కెలు తీర్చే దైవంగా దినదినాభి వృద్ధి చెందుతున్నవిషయం తెలిసిందే, ఈ ఆలయంలో అమ్మవారు తో పాటు కోటేశ్వర స్వామి సైకత లింగ రూపంలో కొలువైఉండగా మరోపక్క సిద్దేశ్వర స్వామి, కాశీ లింగం,గణపతి, నందీశ్వ రుడు, ఆంజనేయస్వామి,కొలువై ఉన్న కోటేశ్వరస్వామిఆలయంఆహ్లాద కర వాతావరణంతో భక్తులను ఆకట్టుకొంటుంది.ఈఆలయంలో ప్రతియేట వైశాఖ శుద్ధ పంచమి శంకర జయంతి నాడు శ్రీపార్వతి కోటేశ్వరస్వామి వారి కళ్యాణం అత్యంతవైభవంగా నిర్వహించ డం ఆనవాయితీగా వస్తుంది. ప్ర స్తుతం ఈ ఆలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో పని చేస్తున్నా ఆలయ ఉత్సవాలను ఘనంగానిర్వహించడానికి తగిన చర్యలుచేపట్టడంలేదని,ఆలయ అభివృద్ధికోసం ప్రచారం సాధనా లను ఉపయోగించడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు.దేవాదా య శాఖ పరిధిలోని ఆలయాల్లో కళ్యాణోత్స వాలు,బ్రహ్మోత్సవాలునిర్వహించేక్రమం లో మరో అనుబంధ ఆలయం నుండి గాని, ప్రభుత్వం తరుపునుండి గాని, పట్టువస్త్రాలు, తలంబ్రాలు, తదితర లాంచనాలనుపాటిస్తూ వస్తున్న విషయంతెలిసిందే,కాని ఏళ్ళ తరబడి దేవాదాయ,ధర్మా దాయ శాఖ ఆధీనం లో ఉండి కూడా కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ఆలయంలో జరిగే ఉత్సవాలకు ఇలాంటి లాంచనా లు పెట్టకపోవడం శోచనీయమని భక్తులు వాపో తున్నారు. ఉత్సవాల్లో ఇలాంటి ఆచారం కొనసాగించడం వల్ల ప్రచారం జరిగి ఆలయంమరింత అభి వృద్ధి చెందే ఆస్కారంఉంది. అత్యంత భక్తుల ఆధరణ ఉన్నా సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు శ్రీ కోటేశ్వరస్వామి ఆలయ ఉత్సవాలను ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించకుండా, తగిన ప్రచారం, ప్రాచుర్యం కల్పించకుండానిర్లక్ష్యం చేయడం విచార కరం.రాబోయేవైశాఖశుద్ధ పంచమి నాడు కోటిలింగాల లో జరిగే శ్రీ పార్వతికోటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవానికివేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నుండి తలంబ్రాలు, పట్టువస్త్రాలు, ప్రభుత్వ లాంచ నాలు అందించేవిదంగా దేవాదా య శాఖ తగు చర్యలు తీసుకో వాలని భక్తులు కోరుతున్నారు.

# చులకనభావంతో పిలిచే కులాల పేర్లను....

**మొదటి పేజీ తరువాయి...**అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని బీసీ కమిషన్ చైర్మన్ సూచించారు.బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ సమాజంలో ఇప్పటికీ కొన్ని కులాల పేర్లు చులకన భావంతో పిలిచేలాగా ఉన్నాయని,తిట్టు పదాలుగా వాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ జాబితాలోని ఎనిమిది కులాల పేర్లు మార్చాలని, కొన్ని పర్యాయపదాలు జోడించాలని వచ్చిన ప్రతిపాదనలపై ఇప్పటికే తెలంగాణ బీసీ కమిషన్ అభ్యంతరాలు కోరిందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సిరిసిల్ల, జగిత్యాలలో పర్యటిస్తున్నామని తెలిపారు. కులాల పేర్ల మార్పులపై ఎవరికైనా అభ్యంత రాలున్నా,ఇతర పర్యాయపదాలు ఉన్నా తెలియ జేయాలని కోరుతూ నోటిఫికేషన్ జారీ చేశామని వెల్లడించారు. కమిషన్ కు వచ్చిన అభ్యంతరాలు, సూచనల ఆధారంగా ఆయా కులాల పేర్ల మార్పుకు చర్యలు తీసుకుంటామని చైర్మన్ తెలిపారు. బీసీ రిజర్వేషన్ ఫలాలు బీసీ కులాల్లోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఉపాధి,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టి ఆమోదించిందని పేర్కొన్నారు.ఈ మేరకు వాటిని అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని, ఇది భారతదేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. అనేక దశాబ్దాల నుంచి వెనుకబాటు గురైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎంతో ప్రయోజనకరంగా మారుతాయని పేర్కొన్నారు. కులం పేరిట ఇబ్బంది పడుతున్న వారు ఆత్మ న్యూనతా భావానికి గురికావద్దని సూచించారు. పిల్లలను చక్కగా చదివించి మంచి ప్రయోజకులను చేయాలని, ఉన్నత స్థానాలు అధిరోహించేలా అన్ని రంగాల్లో వారిని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పేదలకు ప్రభుత్వం విద్యారంగంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్ ఫలాలు పొందాలని సూచించారు. ఆయా కులాల పేర్ల మార్పు అంశం వచ్చే నెలలో పరిష్కరి స్తామని తెలిపారు. బీసీ కులాల్లోని అందరికీ రాజ్యాంగ ఫలాలు అందించేం దుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటించామని గుర్తు చేశారు. త్వరలో మిగతా జిల్లాల్లో పర్యటించి, ఆయా బీసీ కులాల స్థితి గతులను నేరుగా తెలుసు కుంటామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులంతా సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన యువతీ యువకులు, రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**వీర ముష్టి కులం పేరు మార్చాలి...**

వీర ముష్టి అంటే పూర్వ కాలంలో యుద్ధ వీరులు గా వుండే వారని కాలక్రమేణా ముష్టి అనే పదం బిచ్చగాళ్ళు అడుక్కునే పర్యాయ పదం గా మారిందని వీరాముష్టి ప్రతినిధులు బీసీ కమిషన్ చైర్మన్ సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. తమ కులాన్ని వీర భద్రియ కులం గా మార్చాలని విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. అలాగే తమకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**గడ వంశీయులుగా మార్చాలి....**

కులం సర్టిఫికెట్లో తమ కులం పేరు ను గడ వంశీయులు గా మార్చాలని దొమ్మరి కుల సంఘం ప్రతినిధులు బిసి కమిషన్ చైర్మన్ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.కులం పేరు దొమ్మరి ఉండడం వల్ల తాము సమాజంలో అనేక ఇబ్బందులు పడుతు న్నామని చులకన భావంతో చూస్తున్నారని వివరించారు. విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో తమ పిల్లలు అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని బీసీ కమిషన్ చైర్మన్ స్పష్టం చేశారు. కులాలను అలా పిలవడం వల్ల ఎలాంటి ఆత్మ నూన్యత భావానికి గురీకావద్దని చులకన భావం తో ఉండవద్దని సూచిం చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాలలక్ష్మి, బిసి సంక్షేమ జిల్లా అధికారి కల్పన, తహసిల్దార్ రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జైపాల్ రెడ్డి ఔదార్యం




**మొదటి పేజీ తరువాయి...** జయపాలన్న మిత్రమండలి సభ్యులు రేషన్ కిట్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మైత్రి ఛానల్ ఎం.డి. సుజన్‌రావు మాట్లాడుతూ..కుల మతాలకు అతీతంగా మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి సామాజిక కార్యక్రమాలు చేపట్టడంలో ఎల్లప్పుడు ముందు ఉంటారని,అందులో భాగంగానే రూ. 20లక్షలతో 2వేలకు పైగా పేద ముస్లీం కుటుంబాలకు రేషన్ కిట్‌లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈరోజు 200లకు పైగా ముస్లీంలకు పంపిణీ చేశామని, మరో నాలుగు రోజులు ఈ పంపిణీ కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ప్రతీ ఏడు పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని జయపాలన్న మిత్రమండలి ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ముస్లీం సోదరులు మాట్లాడుతూ... కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ కొత్త జయపాల్ రెడ్డి అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టారని, ప్రతీ ఏడు రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరిం చుకొని ముస్లీంలకు నిత్యావసర సరుకులు అందజేయడంతో పాటు, పేద విద్యార్థుల చదువుకు ఆయనేంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జయపాలన్న మిత్రమండలి సభ్యులు ఎం.డి. అఖిల్‌అహ్మద్‌ఖాన్, ఖాలీద్ అక్బర్, అమ్జద్‌లాలా, ఖాలీద్‌సాబ్, మతిన్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# చందయ్యాపల్లెను "రెవెన్యూ గ్రామం"గా ఏర్పాటు చేయాలి

**-రేషన్ షాపు ఏర్పాటు చేయాలి**
**-కలెక్టర్‌కు జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కిషన్ రెడ్డి విజ్ఞప్తి**



**జగిత్యాల ప్రతినిధి మార్చి 27 :** 1995 లో గ్రామపంచాయతీగా ఏర్పాటు కాబడ్డ బుగ్గారం మండలం చందయ్యాపల్లెను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలనీ జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ కు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.అప్పుడు బుగ్గారం గ్రామ పంచాయతీ నుండి చందయ్యాపల్లె వేరు చేయబడి కొత్త గ్రామపంచాయతీ గా ఏర్పడిందని కిషన్ రెడ్డి తెలిపారు.గత ఆగస్టు నెలలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకుపోగా రెవెన్యూ అధికారులకు చెప్పిన నేటికీ అధికారుల స్పందన లేదని కిషన్ రెడ్డి తెలిపారు. భూముల క్రయ, విక్రయాలు రైతులు చేసినప్పుడు రిజిస్ట్రేషన్ ఫీజుల రూపంలో వచ్చే ఆదాయంతో పాటు మైనింగ్, ఇసుక, రెవెన్యూ ఆదాయం పాత పంచాయతీకే వెళ్తుందని దాంతో ఆదాయం లేక చందయ్యాపల్లె పంచాయతీ వెల వెల బోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అంతే కాకుండా చందయ్యా పల్లెలో రేషన్ షాపు లేదని ప్రజలు చిన్నపూర్ వెళ్లి రేషన్ సరుకులు తీసుకువస్తున్నారని దీనికోసం పలుమార్లు అధికారులకు విన్నవించిన ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా ఉందని పేర్కొన్నారు. పరిపాలన సౌలభ్యం కోసమే నూతన గ్రామపంచాయతీ లు ఏర్పాటు చేసినప్పటికి మౌలిక సౌకర్యాలతో పాటు అభివృద్ధి, ఆదాయ మార్గాలు ప్రభుత్వం చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చందయ్యాపల్లెలో ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల కోసం గ్రామంలోనే పోలింగు బూత్ ఏర్పాటు చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, బుగ్గారం వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడం ఇబ్బంది అవుతుందని ఈ విషయంలో ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ చొరవ చూపాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన పిదప పరకాల నియోజక వర్గం ఆత్మకూర్ మండలంలోని అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేసిందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.చందయ్యాపల్లెలో రేషన్ షాపు, పోలింగ్ బూత్ ఏర్పాటు చేయడంతో పాటు రెవెన్యూ విలేజు గా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.అంతే కాకుండా నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీల్లో రేషన్ షాపులు, రెవెన్యూ గ్రామాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ ముఖ్యమంత్రినీ కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మత్స్య పారిశ్రామిక సంఘం సమావేశం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి మార్చ్ 27 :** మెట్‌పల్లి ఈరోజు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ మెట్ పల్లి వారి ఆధ్వర్యంలో అంతర్జా తీయ సహకార సంవత్సరం 2025 సమావేశ కార్యక్రమంలో భాగంగా ఆదర్శ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మెట్ పల్లి సందర్శన కార్యక్ర మం ఘనంగా జరిగింది ఈ సందర్శన కార్యక్రమానికి జగిత్యాల జిల్లా సహకార సంఘ అధికారి మనోజ్ కుమార్ సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్. సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, శాఖ ఫీల్డ్ అధికారి అశోక్, మెట్ పల్లి మచ్చ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పర్రె శంకర్ పాల్గొన్నారు. ఆదర్శ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సందర్శన కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క మచ్చ కార్మికులు ఇన్సూరెన్స్ సౌకర్యం పొందాలని 70 సంవత్సరాలు లోపు ప్రతి ఒక్క మచ్చ కార్మికులు ఇన్సూరెన్స్ పేరు నమోదు చేసుకోవాలని ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వం 350 రూపాయలు ప్రతి సంవత్సరం ప్రతి కార్మికు ఇన్సూరెన్స్ రూపంలో ఇన్సూరెన్స్ కంపెనీకి డబ్బులు కడుతుందని దీనిని మత్స్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రభుత్వానికి సంచార వెహికల్స్ చేపల వంటకాలు వాహనం అలాగే చేపల రవాణా వాహనాలు సబ్సిడీతో ప్రభుత్వం ఆదేశాలు వస్తే సొసైటీకి సమాచారం ఇస్తామని వాటికి దరఖాస్తు చేసు కోవాలని పేర్లు ప్రభుత్వానికి పంపిసా _మని చెరువుల అభివృద్ధికి ప్రభుత్వము చేపట్టే కార్యక్రమాలు పట్టణ మత్స్య పరిశ్రమకు తెలియజేస్తామని వాటిని అధ్యక్షులు సద్వినియోగం చేసుకోవాల ని అలాగే చెరువుల్లో ప్రభుత్వం పంపిణీ చేప పిల్లలు సకాలంలో వచ్చే విధంగా అలాగే ఎక్కువ చేపలు వచ్చేలా ప్రభుత్వానికి విన్నవిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని మత్స్య కార్మికులు లబ్ధి పొందాలని అన్నారు . ఈ కార్యక్రమానికి విచ్చేసి మత్స్య కార్మికులకు పలు ప్రభుత్వ పథకాల లబ్ధి విషయాలు తెలియజేసిన అధికారులకు మర్యాదపూర్వకంగా ఘనంగా శాలువా తో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పట్టణ అధ్యక్షులు పర్రె శంకర్, కుడుముల సాయన్న ,మగ్గిడి సురేష్ ,ఆర్మూర్ గంగన్న, పారిపెల్లి కిషన్, ఆర్మూర్ రంజిత్, పరిమి నరసయ్య, పారిపెల్లి రమేష్,మాన్కాల పోచయ్య , మాన్కాలచిన్నయ్య,ఆర్మూర్ రాజేష్ ,ఆర్మూర్ నరేందర్,తోపారం నాగయ్య గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ఒక యజ్ఞంలా నిర్వహించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 27 :** జిల్లాలో రానున్న రబీ సీజన్ ధాన్యం సేకరణ ప్రక్రియను ఒక యజ్ఞంలా చిత్తశుద్ధిగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో యాసంగి ధాన్యం సేకరణ పై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఒకేసారి కొనుగోలు కేంద్రాలకు తేకుండా వ్యవసాయ అధికారులు చూడాలన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ధాన్యం కొనుగోలులో పారదర్శకత పాటించాలన్నారు. అనంతరం జిల్లా సహకార అధికారి సి.హెచ్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలదే కీలకపాత్ర అన్నారు. పౌరసరఫరాల శాఖ సూచనల ప్రకారమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ రైతులు తెచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలను నిర్ధారించాలని మండల వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ జితేందర్ ప్రసాద్ జిల్లాలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు వివరాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, సహకార, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ, రవాణా, లీగల్ మెట్రలజి అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ,మార్చ్ 27 :** ఈరోజు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పాత మున్సిపల్ ముందర వాటర్ సప్లై లీకేజ్ పనులను పరిశీలించారు కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో వాటర్ లీకేజ్ లేకుండా మరియు మంచినీరు కలుషితం కాకుండా చూడాలని ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులు కడగాలని ట్యాంకులలో బీజింగ్ పౌడర్ కలపాలని సిబ్బందికి ఆదేశించినారు మిషన్ భగీరథ నల్లనీరు పట్టుకోకుండా రోడ్లపై వదిలేసినచో ఆ నల్లాలను డిష్ కనెక్షన్ చేయాలని ఆదేశించినారు. నల్ల బిల్లులు కట్టని వారు వెంటనే కట్టాలని తెలియజేసినారు. సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించినచో కఠిన చర్యలుతప్పవని హెచ్చరించారు. ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు , ముజీబ్ పాల్గొన్నారు.

## కోనో కార్పస్ చెట్ల వల్ల శ్వాసకోశ సంబంధ వ్యాధులు



**చురకలు విలేకరి,మెట్ పల్లి , మార్చ్ 27 :** మెటుపల్లి పట్టణంలో రహదారి మద్యలో డివైడర్ల నడుమ ఉన్న కొనో కార్పస్ చెట్ల వలన పట్టణ ప్రజలు శ్వాసకోశ సంబంధ వ్యాదుల భారీన పడే ప్రమాదం ఉన్నది. వీటి స్థానంలో ఏవైనా పూల మొక్కలు నాటినయెడల ఆరోగ్యం తో పాటు ఆహ్లాదం కూడా ఉంటుంది.కావున కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ జువ్వాడి నర్సింగరావు మరియు కొమిరెడ్డి కరం సూచనల మేరకు కొనో కార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో పూల మొక్కలను నాటగలరని నా యొక్క మనవి.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి మార్చ్ 27 :** ఈరోజు మెట్ పల్లి మండలంలోని పలు గ్రామాలలో సోమవారం రోజున వడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వము ఆదుకోవాలని టిడిపి కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేస్తూ ఏ ఎస్ ఆర్ తండా మరియు రంగారావుపేట మెట్ల చిట్టాపూర్ తదితర గ్రామాలలో వడగళ్ల వాన వల్ల నష్టపైన రైతు కుటుంబాలను పరామర్శించి రైతులను ధైర్యంగా ఉండాలని విజ్ఞప్తి చేసినారు .ఏ ఎస్ ఆర్ తండాలో ఆరబెట్టిన ధాన్యంపై కవర్లు కప్పినప్పటికీ వడగళ్ల వాన వల్ల తడిసిపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గజ్జెల్లి రాజ గణేష్ సిహెచ్ నరసింహ చందు ,ఎండి షాదుల్లా ,ఫిరోజ్ ఖాన్, సిద్దు గంగులోతు మార్వార్, గంగులోతు కర్ణ, జి ప్రభాకర్, జి బాపులాల్ ,జై రమేష్ ,జి తిరుపతి ,దాసు, గంగాధర్, గంగుల గంగ భూమయ్య ,బుచ్చి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ పాం సాగు కోసం ముందుకు రావాలి

**-ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరీ ఇబ్రహీంపట్నం మార్చి (27) :** రైతులు ఆయిల్ పాం సాగు కోసం ముందుకు రావాలని ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ మరియు ఫకీర్ కొండాపూర్ గ్రామం లో గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులతో ఆయిల్ పాం పంట సాగు పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఓ మాట్లాడుతు ఆయిల్ పామ్ పంట సాగు వల్ల ప్రభుత్వం అందిస్తున్న రాయితీ మరియు ఆయిల్ పామ్ దిగుబడి, ఆయిల్ పామ్ సాగు లో ఇతర పంటలతో పోల్చితే వచ్చే లాభలు గురించి రైతులకి వివరించారు. కాగ 13 ఎకరాలలో రైతులు ఆయిల్ పామ్ పంట సాగుకి ముందుకి రావడం జరిగింది. ఈకార్యక్రమం లో ఎఇఓ సాగర్, కంపెనీ ప్రతినిధి అక్షయ్, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన

# ఇన్స్టిట్యూట్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ



**చురకలు విలేఖరి, జగిత్యాల రూరల్, మార్చి 27 :** జగిత్యాల పట్టణ తారక రామ్ నగర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ అంకిత సిడిపిఓ మమత ఆధ్వర్యంలో గురు వారం అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. న్యూట్రిషన్ మరియు అయోడైజ్డ్ సాల్ట్ వాడకంలో ఉపయో గాల గురించి గర్భిణీలకు ఇంతవరకు అవగాహన వారిని ప్రశ్నిస్తూ వారి నుండి వచ్చిన సమాధాన్ని ఫీడ్బ్యాక్ రూపంలో తీసుకున్నారు. ప్రతి ఇంట్లో వండిన న్యూట్రి గార్డెన్ పెంపకం ఇంట్లో వండిన ఆహార పదార్థాలను భుజించడం అయోడైజ్డ్ సాల్ట్ ఆహార పదార్థాలను విలువ చేసుకునే విధానాలను మార్కెట్లో ఉన్నటువంటి ప్యాకెట్ పైన ఎఫ్ రాసి ఉన్నటువంటి ఆహార పదార్థాలు పోషకాలతో కలిపి ఆహార పదార్థాలుగా గుర్తించాలని సవివరంగా వివరిస్తూ కార్యక్రమాన్ని ముందుకు నడిపారు. ఈ కార్యక్రమాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని అంశం పైన అంకిత మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిడిపిఓ మమత, ఐ జి డి అంకిత, సూపర్వైజర్ లావణ్య,రవికుమార్, సంధ్య, అంగన్వాడి టీచర్స్ వనిత, రజిత,ఆశవర్కర్ మంజుల,గర్భిణీలు బాలింతలు పిల్లలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరస్పర సహకారంతోనే ప్రగతి సాధ్యం

**-రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్**



**రామ కిష్టయ్య సంగన భట్ల**

వెనక బడిన తరగతులలో కింది స్థాయి వారు ఆత్మ న్యూనతా భావాన్ని వదిలి, పరస్పర సహకారంతో ప్రగతి బాట పట్టాలని రాష్ట్ర బి సి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ సూచించారు.బీసీ కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు చేస్తున్న పర్యటనలో భాగంగా గురువారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు ధర్మపురి క్షేత్రాన్ని సందర్శించారు. బీసీ కులాలలోని వీరముష్టి, దొమ్మర, కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు తాము ఇక్కడికి వచ్చామని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సోషియో, ఎకనామిక్ కుల గణన సర్వే నిర్వహించి, అసెంబ్లీ లో బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లు ఆమోదించిందని వెల్లడించారు. తమ కులం పేరు విద్యాలయాలు, ఉద్యోగ స్థలాల్లో పిలుచు కునేందుకు ఇబ్బంది పడుతున్నామని, ప్రత్యామ్నాయ పేరు ఇవ్వాలని వీరభద్ర ,దొమ్మరి వారు విజ్ఞప్తులు అందజేశారని వివరించారు. వారి కులాల పేరు మార్పు కోసం ఇప్పటికే ఆయా కులాల ప్రతినిధులతో చర్చించామని తెలిపారు. విజ్ఞప్తులు అందజేసిన వారి స్థితిగతులు నేరుగా తెలుసుకునేందుకు జిల్లా పర్యటనకు తాము వచ్చామని చైర్మెన్ పేర్కొన్నారు. పరిశీలన అనంతరం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.రాజీవ్ యువ వికాస్ పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేపథ్యంలో అత్యంత పేదలను గుర్తించి అందులో వీరిని కూడా అర్హత ఉన్న వారికి వర్తింపజేయాలని వారికి కావాల్సిన కుల ధృవీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం వంటి ఇబ్బందులు లేకుండా వెంటనే జారీ చేయాలని అధికారులకు ఆదేశించామని చైర్మన్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంలో భాగంగా 75 కుల వృత్తుల వారికి అవకాశం కల్పించిందన్నారు. ఆర్థికంగా లేని వారికి మొదటి ప్రాధాన్యతగా ఇవ్వడం జరుగుతుందని ముఖ్యమంత్రి ఆదేశించారని అన్నారు.దొమ్మర, వీర ముష్టి కులాలకు ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.లోకల్ బాడీస్ ఎలక్షన్ల కోసం రిజర్వేషన్ల పెంపు 42 శాతం బీసీలకు ఈ మధ్యనే అసెంబ్లీలో ఆమోదం పొందినట్లు గుర్తు చేశారు. అందులో కింది స్థాయి వారికి అవకాశాలు మెరుగు పరచడానికి చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపులో గతంలో పూర్తిగా వినియోగం కాక పోవడం విచార కర మన్నారు.

**నరసింహుని సన్నిధిలో కమిషన్ చైర్మన్ సభ్యులు**

ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామిని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సభ్యులు సందర్శించారు. దైవ దర్శనాలు చేసుకుని ప్రత్యేక పూజాదులలో పాల్గొన్నారు. ఈఓ శ్రీనివాస్ చైర్మన్ రవీందర్ సభ్యులు వారికి సాంప్రదాయ స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. అంతకు ముందు వారు జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర బీసీ కమిషన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బిసి సంక్షేమ జిల్లా అధికారి కల్పన, తహాశీల్ దార్ కృష్ణ చైతన్య, ఎస్ ఐ ఉదయ్ కుమార్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,మార్చ్ 27 :** కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి మండలం రామ లచ్చక్క పేట గ్రామంలోని మాదిగ కుంట చెరువు పునరుద్ధరణ అభివృద్ధి పనుల కోసం మంజూరైన 12 లక్షల 53వేల రూపాయల విలువైన ప్రొసీడింగ్ పత్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు గ్రామస్తులకు అందజేశారు మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని అన్నారు ఈ నిధుల మంజూరి కి కృషి చేసిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు సహకరించిన రాష్ట్ర భారీ మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ శాఖల అధ్యక్షులు జెట్టి లింగం తీపి రెడ్డి అంజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ దిలీప్ గౌడ్ భూమేష్ షేక్ మహమ్మద్ మాజీ సర్పంచ్ కాశీం గంగాధర్ లక్ష్మారెడ్డి రాజేష్ ఇతరులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన మాజీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 27 :** శాసనమండలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మాజీ మంత్రులు జి.రాజేశం గౌడ్, నేరెళ్ల ఆంజనేయులు, సుద్దాల దేవయ్యల ఆధ్వర్యంలో పలువురు మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా మాజీ శాసనసభ్యులు మరియు శాసనమండలి సభ్యుల సంఘం తరపున సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం శాసనమండలి సభ్యులు, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సత్యనారాయణ గౌడ్, డాక్టర్ నగేష్, డాక్టర్ లింగయ్య, రవీందర్ రెడ్డి, చాడ వెంకట్ రెడ్డి, శాసనమండలి సభ్యులు భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 27 :** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపుకు చెందిన అబ్దుల్ రజాక్ పక్షవాతంతో బాధపడుతుండగా, శారదా విద్యాలయం 1992-93 పదో తరగతి స్నేహితులు అండగా నిలిచారు. మిత్రులందరూ తమ వంతుగా రూ. 66 వేలను జమ చేసి గురువారం అబ్దుల్ రజాక్ కు అందించారు. ఆపదలో అండగా నిలిచిన స్నేహితులకు అబ్దుల్ రజాక్ కృతజ్ఞతలు తెలిపారు.

# కేంద్రం నిధులతో సీసీ రోడ్డు నిర్మాణంకు భూమి పూజ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 27 :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మాణానికి మంజూరైన 5 లక్షలతో గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి చేతుల మీదుగా సీసీ రోడ్డు కు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయం ఎలక్షన్ సమయం లో మాత్రమే కానీ అభివృద్ధి అందరితో కలిసి చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మండలానికి మరిన్ని నిధులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ గారు మండల అధ్యక్షురాలు పూర్ణిమ జిల్లా కార్యదర్శి స్రవంతి బిపేట సుజాత సంగీత అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి చందుపట్ల లక్ష్మారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బందారపు లక్ష్మారెడ్డి మద్దుల బుగ్గారెడ్డి కోనేటి సాయన్న సీనియర్ నాయకులు పిట్ల శ్రీశైలం రావుల గాల్ రెడ్డి పారిపెల్లి సంజీవరెడ్డి యమగోండ కృష్ణారెడ్డి దుమల దేవయ్య మండల ఉపాధ్యక్షులు వగల రాజ్ కుమార్ దాసరి గణేష్,శాగ లక్ష్మణ్ మల్లన్న చందుపట్ల రాజిరెడ్డి జిల్లాసోషల్ మీడియా ఇంచార్జ్ కిరణ్ నాయక్ మానుక బాబు యువమోర్చా మండల ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి పరశురాం రెడ్డి ఇల్లెందుల శ్రీనివాస్ రెడ్డి దిటి నరసయ్య మానుక రాజు యాదవ్ ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డి నంది నరేష్ చిట్టి సోము కుమార్ వడ్నాల భాస్కర్ దిటి నరసయ్య అంతర్పుల తిరుపతి మిరియాల రవీందర్ ఎనగందుల మారుతి బుర్కా వేణు గణేష్ నాయక్ బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 27 :** నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు జగిత్యాల నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్, సంఘం సభ్యులు కోరారు. గురువారం జగిత్యాలకు వచ్చిన కమిషన్ చైర్మన్ నిరంజన్ ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. మహేందర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాలయాల పాలకమండలిల్లో నాయీ బ్రాహ్మణులను ధర్మకర్తలుగా నియామకం చేస్తుందని, తెలంగాణా లోని అన్ని దేవాలయాల్లో నాయీ బ్రాహ్మనులను సభ్యులుగా నియామకం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలయాల్లో క్షవురా వృత్తి పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆలయాల్లో తల వెంట్రుకల టెండర్ల హక్కులను నాయీ బ్రాహ్మణులకే కల్పిస్తూ అట్టి టెండర్ ద్వారా వచ్చే ఆధాయాన్ని మా కార్పొరేషన్ కే చెందేలా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశానని మహేందర్ తెలిపారు. బీసీ ఏ లో ముదిరాజ్ లను చేర్చే విషయంలో ప్రభుత్వం పునరాలో చించాలని, దాంతో తమ సామాజిక వర్గానికి తీరని అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు.తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రల్లో నాయీ బ్రాహ్మణ సంఘ భవనాలకు స్థలం కేటాయించి నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని కోరారు.హైదరాబాద్ కేంద్రంలో నాయీ బ్రాహ్మనుల చదువుకునే పిల్లలకోసం హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరినట్లు మహేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాచమళ్ళ శ్రీనివాస్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, ప్రెస్ గంగాధర్, గంగరాజం, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన పీఎం శ్రీ పథకం కార్యక్రమాలు






**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీఎం శ్రీ పథకం కార్యక్రమాల లో భాగంగా గురువారం పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సంవత్సరం పాఠశాలలో జరిగినటువంటి జాతీయ గణిత దినోత్సవం జాతీయ సైన్స్ దినోత్సవం బాలికల సెల్ఫ్ డిఫెన్స్ కార్యక్రమం ప్రత్యేక విద్యకు సంబంధించి సిడబ్ల్యు ఎస్ ఎన్ కార్యక్రమం ఇలాగ అనేక విషయాలతో పాటు పాఠశాలలో అధిక ఉపస్థితి అటెండెన్స్ కలిగినటువంటి విద్యార్థులను చదువులో ప్రగతి శ్రద్ధ కనబరుస్తున్న విద్యార్థులను అభినందిస్తూ బంగారు పథకాలను అందజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో పాఠశాలలో ఎలాంటి పురోగతి ఉంటుంది అనే విషయాన్ని ఈ సంవత్సరం ఎంతవరకు చేరుకున్నామనే విషయాన్ని గౌరవ ప్రధానోపాధ్యాయులు తమ నివేదికలో తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థుల 100% ఉత్తీర్ణత సాధిస్తారని వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలో 500 మంది లక్ష్యంగా బడిబాట కార్యక్రమం చేపడతామని నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తూ తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పెద్దల సహకారంతో ముందుకు వెళతామని ప్రకటించారు.కార్యక్రమం లో విద్యార్థుల ప్రతిభా పాటవాలతో చక్కటి సందేశాత్మక నృత్య ప్రదర్శనలు జరిగినాయి.అందులో పర్యావరణ పరిరక్షణ, చదువు వల్ల లాభాలు, డ్రగ్స్ మత్తు పదార్థాల వల్ల నష్టాలు తెలియ జేసే సందేశాత్మక నాటికలు నృత్యాలు ఏకపాత్రలు జరిగాయి.ఇట్టి కార్యక్రమం లో ఇబ్రహీంపట్నం కాంప్లెక్స్ లోని డబ్బా, అమ్మకపేట,కోమటి కొండాపూర్, ఇబ్రహీంపట్నంలోని ప్రాథమిక పాఠశాల వడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఈనెల 29న వారసంతకు వేలంపాట




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 27 :** కమాన్ పూర్ గ్రామపంచాయతీ లోని అంగడి బజారుకు (వారసంత) ఈనెల 29న వేలం వేయడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి రాజ్ కుమార్ తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు గ్రామపంచాయతీ కి వచ్చి పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించవలసి ఉంటుంది. డిపాజిట్ చేసిన వారు మాత్రమే వేలంలో పాటకు అర్హులు అని పేర్కొన్నారు. ఇల్లు తమ పేరు పైన ఉన్న వారు మాత్రమే దీనికి అర్హులు అని పేర్కొన్నారు. వేలముల్ షరతులకు లోబడే ఉండవలెను. వేలం పాట పొందిన దానికి మూడు శాతం స్టాంప్ డ్యూటీ కలిపి పాడిన పాట మొత్తంలో నుండి 50 శాతం ముందుగా చెల్లించి గ్రామపంచాయతీ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను రిజిస్టార్ ఖర్చులు కాంట్రాక్టు దారుడు భరించవలెను అని స్పష్టం చేశారు. ఏప్రిల్ మాసం నుండి ఆగస్టు మాసం వరకు రెండు కిస్తుల ద్వారా చెల్లించాల్సి ఉంటుంది అని తెలిపారు.

## బార్ అసోసియేషన్ సభ్యురాలిగా షబానా



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 27 :** కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన షబానా అనే అడ్వకేట్ మంథని బార్ ఎలక్షన్లలో ఈసీ సభ్యురాలిగా గెలుపొందారు.గురువారం ఎన్నికలు జరగగా ఆమె 20 ఓట్లతో గెలుపొందారు. ఆమె ఎన్నిక పట్ల కమాన్ పూర్ మండలానికి చెందిన లల్లు జబ్బర్ ఖాన్ అప్సర్ లు హర్షం వ్యక్తం చేశారు.

## మంథని బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కేవీఎల్ఎన్ హరిబాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) మార్చి 27 :** మంథని బార్ అసోసియేషన్ కు గురువారం ఎన్నికల నిర్వహించగా, అధ్యక్షునిగా కేవీఎల్ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షుడిగా కేతిరెడ్డి రఘోత్తంరెడ్డి, జాయింట్ సెక్రెటరీగా విజయ్ కుమార్, కోశాధికారిగా రాచర్ల రాజేందర్, లైబ్రరీ సెక్రెటరీగా శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీగా ఆర్ల నాగరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా సంతోష్, షబానా లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పాపయ్య పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన వారందరికీ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పట్ల పోరాడుతామని నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పేర్కొన్నారు.

## నిందితుడికి ఏడాది కఠిన కారగార జైలు శిక్ష,జరిమానా

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, మార్చి 27 :** వరకట్న వేధింపు కేసులో నిందితుడికి ఒక ఏడాదికఠిన కారాగార జైలు శిక్షతో పాటు రూ. 4వేల జరిమానా విదిస్తూ కోరుట్ల జెఎఫ్సిఎం జడ్జి పావని తీర్పునిచ్చారు. సిఎంఎస్ ఎస్ఐ కథనం ప్రకారం కోరుట్ల కు చెందిన రాముకు కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన యశోదకు 2007 సంవత్సరంలో వివాహం జరిగిందని, కొన్ని సంవత్సరాల తర్వాత అదనపు కట్నం తేవాలంటూ రాము తన భార్య యశోద ను తరుచూ వేధించేవాడని, ఈ విషయంలో పెద్దమనుషుల సమక్షంలో పలు పంచాయతీలు సైతం జరిగాయి అయినప్పటికీ రాము మారకుండా మరోసారి తన భార్యను వేధించడం తో పాటు 2016 జూన్ లో అదనపు కట్నం కోసం వేధిస్తూ, బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేయగా, బాధితురాలు కోర్టు ద్వారా కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కృష్ణ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.కోర్టు కానిస్టేబుల్ సురేష్ సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ తమ వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు రూ.4000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

# ఆ కులస్తులకు ప్రత్యామ్నాయ పేర్లు ఇవ్వాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 27 :** బుడబుక్కల, పిచ్చకుంట్ల, దొమ్మరి ,వీరభద్రీయ, వంశ రాజ్ కులాల వారు వారి కులాల మార్పు కోసం పెట్టుకున్న వినతిని ఆమోదించాలని టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కోరారు.గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో గాంధీ నగర్ లో దొమ్మర కులస్తుల సంఘ భవనంలో బీసీ సంక్షేమజిల్లా అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలోబీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ కు ఆయా కులాల మార్పు ఆమోదించాలని టీబీసీ జేఏసీ తరపున వినతిపత్రం సమర్పించారు. అనంతరం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్,తిరుమలగిరి సురేందర్,బాల లక్ష్మి లను టీ బీసీ జేఏసీ తరపున ఘనంగా సన్మానించారు.అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ దొమ్మర కులస్తుల స్థితి గతులతోపాటు పిచ్చకుంట్ల,బుడబుక్కల, వంశ రాజ్ ,వీరభద్రీయ, దొమ్మర, కులాల వారు విద్యాలయాలు,ఉద్యోగ స్థలాల్లో,కార్యాలయాల్లో పిలుచు కోవడానికి ఇబ్బందులు పడుతున్న దయనీయ పరిస్థితులను వివరిస్తూ వారి కులాల పేర్లు మార్చాలని తమ అసోసియేషన్ అభిప్రాయంను బీసీ కమిషన్ కు హరి ఆశోక్ కుమార్ వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోషియో,ఎకనామిక్ కుల గణన సర్వే నిర్వహించడం దేశంలోనే చారిత్రాత్మకమన్నారు. రాష్ట్రంలో మున్నూరు కాపు కులాన్ని బీసీ డి గ్రూపు నుంచి బీసీ ఏ గ్రూపు కు మార్చాలని తగు స్థితిగతుల ను పేర్కొంటూ మరో వినతిపత్రం బీసీ కమిషన్ చైర్మన్ కు అందజేశారు. అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం పట్ల హరి ఆశోక్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలుపుతూ చట్టబద్ధతకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల జిల్లా గౌరవ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దిండిగాల విఠల్, జగిత్యాల నియోజకవర్గ బీసీ జేఏసీ అధ్యక్షుడు పుప్పాల నర్సింగరావు, జిల్లా మహిళా జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లులను ఆన్ లైన్ ద్వారా చెల్లించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 27 :** ప్రపంచం రోజు రోజుకి డిజిటల్ యుగంగా మారుతున్నా తరుణంలో, విద్యుత్ వినియోగదారులందరు తమ విద్యుత్ బిల్లులను టీజీఎన్పీడీసీఎల్ యాప్ ద్వారా బిల్లులు చెల్లించి సమయాన్ని ఆదా చేసుకోగలరని జగిత్యాల సర్కిల్ సూపెరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. నెలవారి విద్యుత్ బిల్లులు టీజీఎన్పీడీసీఎల్ యాప్ ద్వారా చెల్లించడం చాలా సులభం,సురక్షితం, సౌకర్యవంతమన్నారు.ముందుగా తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లో ప్లే స్టోర్ కి వెళ్లి టీజీఎన్పీడీసీఎల్ టైప్ చేసి డౌన్లోడ్ చేసుకోవాలి. అనంతరం టీజీఎన్పీడీసీఎల్ యాప్ లో వెళ్లి వినియోగదారుని యూనిక్ సర్వీస్ నంబర్ నమోదు చేసుకొని బిల్లు చెల్లించవచ్చని తెలిపారు.ఇలాప్రతి నెల జెనరేట్ అయ్యిన బిల్లు తాలుకు సమాచారం ఆటోమేటిక్ వస్తుందని, ఇది ఇంట్లోనే ఉండి కేవలం రెండు నిమిషాల వ్యవధిలో చెల్లించవచ్చన్నారు. ఇలా నెల వారి విద్యుత్ బిల్లులు చెల్లించడం వలన చెల్లించిన తాలూకు పూర్వ సమాచారం అందులో చూసుకోవచ్చని తెలిపారు.ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 73568 వినియోగదారులు తమ నెల వారి విద్యుత్ బిల్లులు టీజీఎన్పీడీసీఎల్ యాప్ , థర్డ్ పార్టీ యాప్‌లు అనగా (గూగుల్ పే ,ఫోన్ పే ,పే టియం) ద్వారా కూడా చెల్లిస్తున్నారని వివరించారు . వేసవి కాలం కనుక బయటకి వెళ్లకుండా క్యూ లైన్ లో నిలబడి ఉండకుండా సమయాన్ని ఆదా చేసుకుంటూ, సురక్షితంగా ఇంట్లో ఉంటూ చిటికెలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరారు.

# మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు



**చురకలు విలేకరి, బుగ్గారం , మార్చి 27 :** బుగ్గారం మండలంలోని తాజా మాజీ సర్పంచ్ లను, మహిళా సర్పంచు ల భర్తలను గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి బుగ్గారం పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. పెండింగ్ బిల్లుల కోసం నిరసనలతో పాటు తాజా మాజీ సర్పంచ్ లు అసెంబ్లీని ముట్టడించకుండా ఆపేందుకు పోలీసులు బుధవారం రాత్రి నుండే వీరిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సర్పంచ్ పదవీ కాలంలో అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశామన్నారు. అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు మొత్తం చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని వారు కోరారు. శాంతి యుతంగా తాము నిరసనలు తెలుపుతూ తమ బిల్లులు చెల్లించాలని కోరితే అక్రమంగా అరెస్టు చేసి నిర్భంధించడం అన్యాయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గంగాపూర్, యశ్వంతరావు పేట సర్పంచ్ లు బోరగండ్ల జగన్, కోల రాజు లతో పాటు బుగ్గారం, చిన్నాపూర్, షేకల్ల, సిరికొండ సర్పంచ్ ల భర్తలు మూల శ్రీనివాస్ గౌడ్, ధమ్మ నర్సింగ్, వెల్కటూరి రమేష్, చెన్నమల్ల ప్రవీణ్ లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

# గడప క్రిష్ణమూర్తిని పరామర్శించిన శ్రీను బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 27 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు బాబు సోదరుడు శీనుబాబు పలు కుటుంబాలను పరామర్శించారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గడప క్రిష్ణ మూర్తి వాళ్ళ అక్కయ్య గడప రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా గడప కృష్ణమూర్తిని గురువారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పరామర్శించారు.ఇందులో భాగంగా రాజేశ్వరి చిత్రపటం వద్ద శ్రీను బాబు పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మంథని డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు కాంగ్రె,మండల ప్రధాన కార్యదర్శి మల్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రెబల్‌రాజ్ కుమార్, మాజీ ఎంపీటీసీ సేవ్యా శంకర్ కాంగ్రెస్ నాయకులు ఇనుగంటి రామారావు, ఫీట్ల గోపాల్, అంబీరు శ్రీనివాస్, కిషన్ రెడ్డి,, కోలా నర్సాగౌడ్, బోనాల సత్యం, ఇనుగంటి శ్రావణ్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 27 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం కార్యక్రమంలో బాగంగా కొండగట్టు ఘాట్ రోడ్డు నుండి వాహనాలు కిందకు వచ్చి నేషనల్ హైవే -63 ని కలిసే వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నందున మల్యాల సీఐ నీలం రవి ఆధ్వర్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రెండు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ నీలం రవి మాట్లాడుతూ స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుతో అధిక వేగంతో వస్తున్న వాహనాలు నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. రోడ్డు ప్రమాదల నివారణలో ప్రజలు కూడా భాగస్వాములై ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదలను నివారిచడం లో కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి పోలీసులు తీసుకున్న చొరవను స్థానిక ప్రజలు అభినందించారు.

## వీర హనుమాన్ విజయయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మార్చి 27 :** భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ మెట్ పల్లి శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9న వీర హనుమాన్ విజయయాత్రను పట్టణంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శ్రీ కాశిబాగ్ హనుమాన్ దేవాలయంలో గురువారం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహర్ తుకారం,ప్రాఖండ కార్యదర్శి మర్రి భాస్కర్,నగర అధ్యక్షులు అరిగెల సత్యనారాయణ,నగర కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, సహ కార్యదర్శి ముక్క నరేష్ కుమార్, భజరంగ్ దళ్ నగర సంయోజక్ గట్ల ఉత్తేజ్,బర్ల నర్సయ్య, గుంటుక గంగాధర్,దొంతుల లక్ష్మణ్, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివ కళ్యాణం

**-రేపటి నుంచి జాతర ఉత్సవాలు**

**-ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు**



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 27 :** గొల్లపల్లి మండలం చిల్వా కోడూర్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయంలో జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గురువారం అత్యంత వైభవోపేతంగా శివ కళ్యాణం జరిగింది. కళ్యాణానికి గ్రామస్తులందరూ పాల్గొన్నారు. వేద పండితులు భాస్కర్ శర్మ, నవీన్ శర్మ లు పాల్గొని శివ కళ్యాణం జరిపించారు.అర్చకులు బజరంగం, గణేష్ శర్మ, ఆలయ చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అన్నప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సింగారం కొమురయ్య భక్తులు ఆంజనేయ స్వామి భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలు క్షమించరానివి

## -చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 27 :** కేంద్ర మంత్రి అమిత్ షా బిఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు క్షమించరానివని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కాంగ్రెస్ యువనేత దుద్దిళ్ల శీను బాబు అన్నారు.కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన " జై బాపు, జై భీమ్, జై సంవిధన్ అభియాన్ సన్నాహక సమావేశం లో తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి ,దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు.తెలంగాణ ఆయిల్ ఫెడ్



కార్పొరేషన్ చైర్మెన్ శ్రీ జంగా రాఘవ రెడ్డి ,దుద్దిల్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" అభియాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం- అంబేద్కర్ పై అమిత్ షా అహంకార పూరిత వ్యాఖ్యలు క్షమించరానివి పేర్కొన్నారు. -కేంద్రంలోని అమిత్ షా మరియు బీజేపీ ప్రభుత్వం, ఆర్ఎస్ ఎస్ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నిర్మాతలను అవమానిస్తోం దని ఆరోపించారు. - బీజేపీ రాజ్యాంగ మార్పు కుట్ర ప్రజలకు తెలియజేయాలి అన్నారు. -మహాత్మా గాంధీ, అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని పేర్కొన్నారు. - జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని స్పష్టం చేశారు. రాజ్యాంగ రక్షణే మా ప్రధాన లక్ష్యంరాజ్యాంగం మరియు అంబేద్కర్ పై జరుగుతున్న కుట్రలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ గ్రామానికి తిరిగి ప్రజలకు తెలియచేయలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీలు పోలేటి మారుతి మల్యాల రామచంద్రం గౌడ్, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, రాజు రెబల్,ఆకుల ఓదెలు, పిడుగు శంకర్, ఇనగంటి రామారావు, అంబిరు శ్రీనివాస్ కిషన్ రెడ్డి, బొజ్జ రాజాసాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ

## -కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 27 :** దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది..,,,,తెలంగాణకు స్వేచ్ఛ స్వాతంత్ర్యలను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జై బాబు,,,,,, జై భీమ్,,, జై సంవిధాన్,,,,,, కార్యక్రమాన్ని గురువారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,,,,,.ప్రజలకు ప్రశ్నించే హక్కునిచ్చి... అధికారులకు, నాయ కులకు పని చేసే బాధ్యతను గుర్తుచేసేది రాజ్యాంగం అన్నారు.రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలను అంది స్తున్నామన్నారు.రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలనే బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.బీఆర్ఎస్ పార్టీతో మన పార్టీని కాంగ్రెస్ నాయకులు కంపేరర్ చేసుకోవద్దన్నారు.ప్రజలను వాళ్ళు దోచుకుంటే మనం ప్రజలకు పంచిపెడుతున్నామన్నారు.కష్టపడ్డ నేతలందరినీ పార్టీ విస్మరించదు.



అందరికీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు.తంగళ్లపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశానికి మండల అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వేచ్ఛ స్వాతంత్ర్యం కావాలని చెప్పి సమరంలో అహింస మార్గంలో సమరం చేసిన వ్యక్తి బాపు అని ఆయన కొనియాడారు.దళిత బడుగు బలహీన వర్గాల కోసం సమాన హక్కుల కోసం రాజ్యాంగ ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమే అన్నారు.75 సంవత్సరాలు అనేక పార్టీలు దేశాన్ని పాలిస్తే.సింహ భాగం కాంగ్రెస్ పార్టీ పాలించిందన్నారు.ఎవరు కూడా రాజ్యాంగాన్ని ముట్టుకొనే ప్రయత్నం చేయలేదు.కానీ ఎవరికి రాని దురాలోచన బిజేపి వచ్చిందన్నారు.బీజేపీ పార్టీకి బాధ్యత లేదు.ఎందుకు కంటే ఎందులో బాగసౌమ్యం కాలేదు.బీజేపీ కుట్రలు పసిగట్టి భారత్ జోడా యాత్ర చేపట్టిన నాయకుడు రాహూల్ గాంధీ అని అన్నారు.దేశ ప్రజలను ఏకం చేయడానికి భారత్ జోడో యాత్రను చేపట్టి ప్రజల్లో చైతన్యం తెచ్చారని అప్ కీ బార్ 400 సిట్ అనే నినాదం తో ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీ పార్టీ రాజ్యాంగం మార్చే కుట్రలు చేసింద న్నారు.రాజ్యాంగ రచించిన అంబేద్కర్ పై అనాలోచితంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా చివరికి దేశ ప్రజల ముందు తలవంచక తప్పలేదు.అది రాజ్యాంగం గొప్పతనం అన్నారు. తెలం గాణ ఇచ్చి స్వేచ్ఛ స్వాతంత్ర్యం ఇచ్చింది సోనియా గాంధీ అన్నారు.మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి నిరూపించాడుగత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసినా కూడా అన్ని ఆరు గ్యారంటిలను అమలు చేసే దిశగా పని చేస్తున్నాం..బీసీ కుల గణనన చేసి అన్ని వర్గాలకు న్యాయం చేసేలా చేసిందు ఎన్నో యేండ్ల కల ఎస్సి వర్గీకరణ కు అసెంబ్లీలో బిల్లు ఆమోదించారన్నారు. తీర్మానాన్ని పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్రంలో ఉన్న బీజేపీ దే నన్నారు.దేశ సమగ్రత, సౌరబౌమది కారన్ని కాపాడానికి ఇందూరగాది, రాజీవ్‌గాంధీ ప్రాణాలు కోల్పోయన్నారు .ఈ కార్యక్రమంలో పిసిసి కోఆర్డినేటర్ ఆవెజ్ ఖాన్, జిల్లా కోఆర్డినేటర్ చిలుక రమేష్ గారు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహా గౌడ్, డైరెక్టర్లు జిల్లా కమిటీ నాయకులు మండల కమిటీ నాయకులు సీనియర్ నాయకులు తంగడపల్లి మండల గ్రామ శాఖ అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై సీసీఎస్ పోలీసుల దాడి

## -ఆరుగురి అరెస్టు... రూ.32490 నగదు, 6 సెల్ ఫోన్ల స్వాధీనం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 27 :** జగిత్యాల జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వకోట గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు



పేకాట స్థావరం పై సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడి చేసి ఆరుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.32490 నగదు,6 మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మేడిపల్లి పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. ఎస్పీ ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ రమేశ్, కానిస్టేబుళ్లు వినోద్ రమేష్ పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 27 :** బిఆర్ఎస్ మాజీ సర్పంచులపై అక్రమంగా పెడుతున్న కేసుల గురించి గురువారం జగిత్యాల ఎస్పీని కలిసి సరైన న్యాయపాలన అందించాలని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయంలో ఫ్రెండ్లీ పోలీసులతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని,ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి ప్రజల్ని బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పోలీసులు రాజ్యాంగానికి చట్టానికి లోబడి పని చేయాలన్నారు. ఒక పార్టీకి లోబడి పని చేస్తే తగిన మూల్యం చెల్లించుకుం టారన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ప్రజా సమస్యలపై పోరాడుతూ మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ప్రజల పక్షాన ఎండగడుతూనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామ్మోహన్ రావు, పిఎసీఎస్ చైర్మన్లు సాగర్ రావు, మహిపాల్ రెడ్డి, మధుసూదన్, మాజీ ఏఎంసి చైర్మన్ జనగం శ్రీనివాస్, జగిత్యాల రూరల్, అర్బన్ మండల అధ్యక్షులు ఆనందరావు, తుమ్మ గంగాధర్, మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి, ప్రవీణ్, తిరుపతి, ఎల్లా రాజనర్సు రాజన్న, కరుణాకర్, మల్యాల మండలం మాజీ కో ఆప్షన్ అజార్, నాయకులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరిగిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న నరేందర్ రెడ్డి



## -పార్టీని బూతు స్థాయి నుండి పటిష్టం చేయడానికి దిశా నిర్దేశం -రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే,కెసి వేణుగోపాల్ మరియు శిక్షకుల నిర్దేశం -జిల్లా అధ్యక్షుల సమస్యలు,అభిప్రాయాలు తెలుసుకున్న అగ్రనాయకులు

**చురకలు ప్రతినిధి కరీంనగర్, మార్చి 27 :** ఢిల్లీ లోని ఇందిరా భవన్ లో గురువారం రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే,కేసి వేణు గోపాల్ సమక్షంలో జరిగిన జిల్లా,నగర కాంగ్రెస్ అధ్యక్షుల సమావేశంలో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.దేశంలోని పదహారు రాష్ట్రాలలో గల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను ఆహ్వానించి పార్టీ బూతు స్థాయినుండి బలోపేతం చేయడానికి దిశా నిర్దేశం చేయడంతో పాటు జిల్లా అధ్యక్షుల యొక్క సమస్యలు అభిప్రాయాలు తీసుకున్నారు. భవిష్యత్తులో జిల్లా అధ్యక్షులకు మరిన్ని బాధ్యతలు అప్పగించాలని నిర్ణయిం చారు.అగ్ర నాయకులు మాట్లాడిన అనంతరం శిక్షకులు పలు అంశాలపై జిల్లా అధ్యక్షులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.